# బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్**

**వేంపల్లె,జూన్07.అక్షర టైమ్స్:-** కడప జిల్లాలో బూత్ స్థాయి నుంచి భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పిలుపునిచ్చారు. వేంపల్లిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మన ఊరు - మన జెండా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి లతో కలిసి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. వారి రాక సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా పేల్చి, పూలు చల్లి, గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీ అంత్యోదయ స్ఫూర్తి, విధివిధానాలను ప్రతి బూత్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని సూచించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ లక్ష్యాలను ప్రతి ఒక్కరికీ చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత, ఎర్రబోయిన రవి యాదవ్, సురేష్, దశరథ, శివకృష్ణ, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పై అవగాహన సదస్సు

**ఆదోని,జూన్07.అక్షర టైమ్స్:-** ఆదోని నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు సిద్ధార్థ నాయుడు మాట్లాడుతూ, క్లస్టర్లు, యూనిట్ సభ్యులకు వివరిస్తూ ఈ నెల 14వ తేదీ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై పార్టీ నాయకులు, క్లస్టర్ సభ్యులు, యూనిట్ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం, వార్డులో అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని నాయకులు సూచించారు. ఎస్. ఐ. ఆర్ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దే అవకాశం



ఉంటుందని, మరణించిన వారి పేర్లు తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు చోట్ల ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మరో రెండు మూడు రోజుల్లో బి ఎల్ ఎ లకు కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఓటర్ వెరిఫికేషన్



ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై ఎలాంటి అపోహలు లేదా భయాలు అవసరం లేదని, ప్రజల ఓటు హక్కులను పరిరక్షించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన పారదర్శక ప్రక్రియ ఇదని నాయకులు కు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డైరెక్టర్లు, అనుబంధం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గమ్మ ఆలయంలో భాగవత సప్తాహం ప్రారంభం

**జూన్ 7 నుంచి 13 వరకు భాగవత సప్తాహం నిర్వహణ**

**ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి**



**వేంపల్లె,జూన్07.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ఆదివారం నుంచి భాగవత సప్తాహం కార్యక్రమాలు ప్రారంభమైనట్లు పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి తెలిపారు. ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు భాగవత సప్తాహం, భగవద్గీత పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి మాట్లాడుతూ, రవికుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు ఏడు రోజుల పాటు భాగవత సప్తాహాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. భాగవత సప్తాహంలో పాల్గొనడం వల్ల భక్తి, జ్ఞానం, మనశ్శాంతి కలుగుతాయని, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వపాఠశాలల ప్రతిభ కు గౌరవం ప్రథమ స్థానం విద్యార్థులకు సన్మానం







**విద్యార్థుల కృషికి ప్రశంసల జల్లు కురిపించిన: గుడిసి ఆది కృష్ణమ్మ**

**ఆదోని,జూన్07.అక్షర టైమ్స్:-** గుడిసె కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యా కుసుమలకు అభినందన మరియు సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిసె ఆది కృష్ణమ్మ హాజరై విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి అద్భుతమైన ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని నిరూపించారని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యారంగంలో రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు సాధించిన విజయాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని, ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమైన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాలు ఆదోని నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొంటూ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈమకార్యక్రమ లో సీనియర్ నాయకులు ఉమపతి నాయుడు, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఉమ్మి సలీం, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, విట్టా రమేష్ , బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ శర్మ, సోమశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మనోరయ్య, వాల్మీకి సంఘం నాయకుడు రాంబీం నాయుడు, మాజీ ఎంపీపీ మురళి, బస్సాపురం రామస్వామి, బుద్ధారెడ్డి బజారప్ప, గణేకల్ మల్లయ్య, కల్లుబావిమల్లికార్జున, రాఘవరెడ్డి , బాబురావు, భరత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు, గుడిసె కృష్ణమ్మ సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు భృతి ఎక్కడ.? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నాయకులు

**ఉద్యోగాలు లేవు..భృతి అయిన ఇవ్వండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన: జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డివైఎఫ్ఐ**

**ఆదోని,జూన్07.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డివైఎఫ్ఐ ఆదోని మండల కమిటీ సమావేశం లో మండల నాయకులు శ్రీకృష్ణ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేయాలని,సంబరాలు' చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వం గొప్పతనం గురించి చెప్పాలని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నారని అన్నారు. మరి ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ పరిస్థితి ఏమైందని దాని గురించి మాట్లాడకుండా మౌనం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంటామని మాయమాటలు చెప్పారని. లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి అదిగో



ఉద్యోగం ఇదిగో ఉద్యోగం అంటూ నిరుద్యోగులను మోసం చేయడం తప్ప ఒక్క పరిశ్రమ కూడా పెట్టిన పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పడం ఆపి నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయడానికి డివైఎఫ్ఐ పూనుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరేష్ మండల నాయకులు చిరంజీవి, ఉసెని, గర్జప్ప, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు చేసే ఈ చిన్న తప్పులు మీ దంతాలకు శాపంగా మారుతున్నాయని తెలుసా



దంతాల మీద ఉండే తెల్లటి పొర ఎనామెల్ మన పళ్లకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. అయితే ఇటీవలి కాలంలో భారతీయులలో ఈ పొర వేగంగా క్షీణిస్తోందని దంత వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వృద్ధాప్యం వల్ల మాత్రమే కాకుండా, మనం నిత్యం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా పళ్ళు బలహీనంగా మారుతున్నాయని, తద్వారా తీవ్రమైన సెన్సిటివిటీ సమస్యలు తలెత్తుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**దైనందిన అలవాట్లు:** చాలామంది పళ్ళు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో దంతాలను చాలా వేగంగా, గట్టిగా రుద్దుతుంటారు. ముఖ్యంగా గట్టి బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌లను వాడటం వల్ల పళ్ళపై ఉండే సహజమైన ఎనామెల్ పొర క్రమంగా అరిగిపోతుంది. దీనివల్ల పళ్ళు సెన్సిటివిటీకి గురై, చల్లని లేదా వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు తీవ్రమైన నొప్పి వస్తుంది. మరోవైపు నేటి ఆధునిక ఆహారపు అలవాట్లు కూడా దంతాలకు ముప్పుగా మారాయి. అలాగే శరీరంలో తగినంత నీరు లేకపోవడం వల్ల లాలాజలం ఉత్పత్తి తగ్గి, నోటిలోని ఆమ్లాలు దంతాలను మరింతగా దెబ్బతీస్తాయి. లాలాజలం అనేది దంతాలకు సహజమైన రక్షణను అందిస్తుంది, కాబట్టి రోజంతా తగినంత నీరు తాగడం చాలా అవసరం.

**కృత్రిమ పద్ధతులు:** తెల్లని చిరునవ్వు కోసం సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందిన నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా బొగ్గు వంటి ఇంటి చిట్కాలను పాటించడం దంతాల పాలిట శాపంగా మారుతోంది. ఇవి తాత్కాలికంగా పళ్ళను తెల్లగా చేసినప్పటికీ, వాటిలోని ఘాటైన పదార్థాలు ఎనామెల్‌ను శాశ్వతంగా తొలగిస్తాయి. ఒక్కసారి ఎనామెల్ పొర పోతే అది మళ్ళీ తిరిగి రాదు. అందుకే సాధారణ టూత్‌పేస్టుల కంటే దంతాల ఎనామెల్‌ను రక్షించే ప్రత్యేకమైన పేస్టులను వాడటం మంచిది. ఇవి కాకుండా ఆమ్లాల దాడి నుండి రక్షిస్తాయి.

# నిద్రలో నోటితో శ్వాస తీసుకుంటున్నారా దాని వల్ల కలిగే నష్టాలేంటో తెలిస్తే షాకవుతారు



సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల నోటిలో తేమ సమతుల్యంగా ఉంటుంది. కానీ నోటి ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు లాలాజలం ఆవిరైపోయి నోరు పొడిబారిపోతుంది. దీనివల్ల దంతాలపై ఉండే రక్షణ పొర కరిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ పరిస్థితి పళ్ళను పుచ్చిపోయేలా చేయడమే కాకుండా ఇతర దంత సమస్యలకు దారితీస్తుంది. చాలా మందికి నిద్రలో తెలియకుండానే నోరు తెరిచి శ్వాస తీసుకునే అలవాటు ఉంటుంది. అయితే ఈ చిన్న అలవాటు మీ దంతాల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని మీకు తెలుసా? నిద్రలో నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల దంతక్షయం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. నోటి లోపల ఉండే తేమ తగ్గిపోవడం వల్ల దంతాలను కాపాడే సహజ సిద్ధమైన రక్షణ వ్యవస్థ దెబ్బతింటుంది.

**బ్యాక్టీరియా వృద్ధి:** నిద్రలో నోరు తెరిచి ఉంచడం వల్ల నోటిలోని ఆమ్ల గుణాలు పెరుగుతాయి. సాధారణంగా నోటిలో ఉండాల్సిన స్థాయి కంటే ఆమ్లత్వం పెరిగినప్పుడు దంతాల మీద ఉండే ఎనామెల్ పొర మెత్తబడి కరిగిపోతుంది. దీనివల్ల దంతాలలోని ఖనిజ లవణాలు తగ్గిపోయి అవి బలహీనపడతాయి. దీనివల్ల పళ్ళు త్వరగా పుచ్చిపోవడం లేదా పళ్ళ మధ్య ఖాళీలు ఏర్పడటం వంటివి జరుగుతాయి. నిద్రలో ఇలా శ్వాస తీసుకోవడం వల్ల శరీరానికి అందాల్సిన ఆక్సిజన్ స్థాయిలో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది.

**నివారణ మార్గాలు:** ఈ సమస్య నుండి బయటపడాలంటే ముందుగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. నిద్రపోయే భంగిమలో మార్పులు చేసుకోవడం వల్ల కొంతవరకు ఉపశమనం లభిస్తుంది. ఒకవేళ ముక్కు దిబ్బడ లేదా ఇతర శ్వాసకోశ సమస్యల వల్ల నోటితో శ్వాస తీసుకుంటుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రాత్రి పడుకునే ముందు దంతాలను శుభ్రంగా బ్రష్ చేయడం వల్ల బ్యాక్టీరియా వృద్ధిని అరికట్టవచ్చు. పళ్ళ మధ్య ఇరుక్కున్న ఆహార పదార్థాలను తొలగించడానికి ప్రత్యేకమైన దారం వాడటం మంచిది. పగటి సమయంలో తగినంత నీరు తాగడం వల్ల శరీరంలో తేమ శాతం పెరుగుతుంది. ఇది లాలాజలం ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. గాలిలో తేమ తక్కువగా ఉన్నప్పుడు పడకగదిలో హ్యూమిడిఫైయర్ వంటి పరికరాలను వాడటం వల్ల నోరు పొడిబారకుండా చూసుకోవచ్చు. దంతవైద్యులను క్రమం తప్పకుండా సంప్రదించి పళ్ళ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం వల్ల దంతక్షయం నుండి తప్పించుకోవడమే కాకుండా మీ చిరునవ్వును శాశ్వతంగా కాపాడుకోవచ్చు.

# అతిగా ఆలోచిస్తే బీపీ పెరుగుతుందా నిజం ఇదే!



ఈ రోజుల్లో అతిగా ఆలోచించడం చాలా సాధారణంగా మారిపోయింది. ఇది కేవలం మానసిక ఆరోగ్యాన్నే కాకుండా శారీరక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. అందుకే ఎక్కువగా ఆలోచించడం వల్ల రక్తపోటు పెరుగుతుందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడం అవసరం. మరి దీనిపై నిజం ఏమిటో తెలుసుకుందాం. నేటి వేగవంతమైన జీవితంలో, ఒత్తిడి, అతిగా ఆలోచించడం సర్వసాధారణం అవుతున్నాయి. చాలా మంది చిన్న విషయాల గురించి కూడా నిరంతరం ఆలోచిస్తూ ఉంటారు, దీనివల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది. అతిగా ఆలోచించడం వల్ల మానసిక అలసట, ఆందోళన, నిద్రలేమి, ఏకాగ్రత లోపం వంటివి ఏర్పడవచ్చు. ఇది క్రమంగా శరీరంపై ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి హార్మోన్ల మార్పులకు కారణమై, హృదయ స్పందన రేటును ప్రభావితం చేస్తుంది. తరచుగా, ఒక వ్యక్తి చిరాకుగా భావిస్తారు. వారి రోజువారీ కార్యకలాపాలు ప్రభావితమవుతాయి. దీర్ఘకాలిక అతిగా ఆలోచించడం ఒక వ్యక్తి మానసిక సమతుల్యతను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ అలవాటు మానసిక ఆరోగ్యాన్నే కాకుండా శారీరక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల, అతిగా ఆలోచించడం రక్తపోటును పెంచుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. తెలుసుకుందాం.

